TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక: 149 ఎడిటర్: సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.23.12.2025 పేజీలు: 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# 29 నుంచి అసెంబ్లీ

## డిసెంబర్ 30, 31, జనవరి 1 సెలవు

## మళ్లీ 2వ తేదీ నుంచి కొనసాగింపు

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి మంతనాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు డిసెంబరు 29 నుంచి ప్రారంభంకానున్నాయి. డిసెంబరు 30, 31, జనవరి 1న అసెంబ్లీకి సెలవులిచ్చే అవకాశాలు ఉన్నాయి. మళ్లీ జనవరి 2వ తేదీ నుంచి సమావేశాలు కొనసాగనున్నాయి. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంత్రులతో భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాలు, కేసీఆర్ విమర్శలు, కృష్ణా, గోదావరి జలాల సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నీటివాటాలు, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను శాసనసభ సమావేశాల సందర్భంగా చర్చకు పెట్టనున్నట్టు సమాచారం. నీటిపారుదల అంశాలపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిలదీయాలని మంత్రులతో చర్చించినట్టు తెలిసింది. ఈ భేటీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, పీఏసీఎస్ ఎన్నికలు, మున్సిపల్, జెడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్టు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీరాజ్ చట్ట సవరణకు శాసనసభ ఆమోదం కూడా తెలిపింది. అయితే రిజర్వేషన్లు 50శాతం పరిమితి మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు లేకుండా ఎంపీటీసీ,



జెడ్పీటీసీ ఎన్నికలు జరపకూడదని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రయివేటు బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు తదితర చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నది. కాగా జనవరి 2 నుంచి జరిగే శీతాకాల సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ), తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) నేతలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వచ్చి రెవెన్యూ ఉన్నతాధికారులతో శాఖాపరమైన సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేశ్‌కుమార్ సమక్షంలో రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి లచ్చిరెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు, టీజీటీఏ ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి భిక్షం, కోశాధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 45 టీఎంసీలకు లేఖ రాయడం చారిత్రక తప్పిదం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి 45 టీఎంసీలు చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాయడం చారిత్రక తప్పిదమని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 టీఎంసీలకు బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం అటవీ, పర్యావరణ వంటి ఏడు అనుమతులను ఇచ్చిందని గుర్తు చేశారు.

90 టీఎంసీ లకు సంబంధించి 2022లో జీవో నెంబర్ 246ను జారీ చేశామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను వెనక్కి తెచ్చిందన్నారు. ఏడు నెలలవుతున్నా ప్రభుత్వం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. ఏపీలో చంద్రబాబు, ఢిల్లీలో మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి భయపడుతున్నారని అన్నారు. 90 టీఎంసీలను 45 టీఎంసీలకు తగ్గించి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసున్నారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. 2014 నుంచి 2023 వరకు 17.24 లక్షల ఎకరాల భూమి కి సాగునీరు అందించామని అన్నారు. మిషన్ భగీరథ, చెక్‌డ్యామ్‌ల ద్వారా 31 లక్షల ఎకరాల భూమిని స్థిరీకరించామని వివరించారు.

బీఆర్ఎస్ హయాం లో మొత్తం 48 ఎకరాల భూమికి నీళ్లిచ్చామని అన్నారు. 2024-25లో 6,55,895 ఎకరాలకు, 2025-26లో 5,05,000 ఎకరాలు కలిపి మొత్తం 11 వేల ఎకరాలకు నీళ్లిస్తామన్నారనీ, ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా తప్పు చెప్పానంటూ క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లను కూల్చివేస్తున్న అసలైన ఉగ్రవాది రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూలితే శవాలను బయటకు తీయలేని చాతగాని ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి ప్రయోజనాలు పట్టడం లేదన్నారు. ఈ ద్రోహాన్ని వదిలిపెట్టబోమని చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో



ఊరూరా డప్పు కొట్టి ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఆయా జిల్లాల్లో సభలు నిర్వహిస్తామని అన్నారు. 90 టీఎంసీల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

### కేసీఆర్ స్టేట్స్‌మెన్ రేవంత్ స్ట్రీట్ రౌడీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్టేట్స్‌మెన్ అనీ, సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ మరుగుజ్జు మనస్తత్వం ఉన్న వ్యక్తి అని చెప్పారు. కేసీఆర్ వ్యక్తిత్వం హిమాలయాల ఎత్తుంటే, రేవంత్ చిల్లల రాజకీయాలు చేస్తూ సంకుచిత మనస్తత్వంతో ఉన్నారని అన్నారు. త్యాగాల చరిత్ర తమదనీ, వెన్నుపోటు చరిత్ర వారిదని చెప్పారు. సోనియాను దేవత అనీ, బలిదేవత అన్నారని గుర్తు చేశారు. ఆసరా పెన్షన్ రూ.నాలుగు వేలు, మహిళలకు రూ.2,500 ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీని ఎందుకు రద్దు చేశారని అడిగారు. రేవంత్‌రెడ్డికి నీతి, జాతి, విలువలున్నాయా?అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాలొన్నారు.

# నగరవాసులకు జీహెచ్ఎంసీ అదిరిపోయే శుభవార్త

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్నుకు సంబంధించి సోమవారం ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లింపులపై వన్ టైమ్ స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. బకాయిలను ఒకేసారి చెల్లిస్తే వడ్డీపై 90 శాతం వరకు రాయితీ పొందవచ్చని నగరవాసులకు శుభవార్తను అందించింది. ప్రభుత్వ మరియు ప్రయివేటు ఆస్తుల పెండింగ్ బకాయిలపై ఈ రాయితీ ఇవ్వబడుతుంది. వినియోగదారులు కేవలం ఆస్తి పన్నులో వడ్డీని 10 శాతం చెల్లిస్తే సరిపోతుందని జీహెచ్ఎంసీ తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని రకాల ప్రయివేటు మరియు ప్రభుత్వ ఆస్తులకు ఈ రాయితీ వర్తిస్తుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ




కర్ణన్ తెలియజేశారు.

### వారికీ వర్తింపు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిని విస్తరించిన విషయం తెలిసిందే. 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జీహెచ్ఎంసీలో విలీనమైన ప్రాంతాలకు కూడా ఈ ప్రత్యేక రాయితీ వర్తిస్తుంది. ఈ రాయితీ ద్వారా ప్రజలపై భారం తగ్గడంతో పాటు జీహెచ్ఎంసీకి గణనీయమైన ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

# జర్నలిస్టులకు త్వరలో కొత్త అక్రిడిటేషన్లు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో 252ను జారీ చేసింది. ఈమేరకు కొత్త నిబంధనలను రూపొందించింది. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేండ్లుగా ప్రభుత్వం నిర్ణయంచింది. ఇప్పుడు ఏర్పాటయ్యే కమిటీలే మళ్లీ కొత్తవి వచ్చే వరకు కొనసాగుతాయి. తాజా జీవోలో అక్రిడిటేషన్లను రెండుగా వర్గీకరించారు. ఫీల్డ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు కార్డులు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు అందజేశారు. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వనున్నట్టు కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే మీడియా కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు ఉపయోగించు కోవచ్చని జీవోలో తెలియజేశారు. ఇదిలా ఉండగా డిజిటల్ మీడియాకు తొలిసారిగా అక్రిడిటేషన్ నిబంధనలను ప్రభుత్వం విడుదల చేసింది.

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది యూనిక్ విజిటర్లు ఉండాలని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారని జీవోలో తెలియజేశారు. ఇదిలావుండగా ఆయా పత్రికలకు అర్హతలను ప్రభుత్వం నిర్ణయించింది. పత్రికలకు సంబంధించి కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి శాటిలైట్ ఛానళ్లు 50 శాతం వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలనీ, లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం మూడు బులెటిన్లు టెలికాస్ట్ చేయాలని నిబంధనల్లో పొందుపరిచారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హతగా నిర్ణయించింది.

15 ఏండ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏండ్ల అనుభవంతో పాటు 58 ఏండ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనల్లో పేర్కొన్నారు. అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు మీడియా అకాడమీ చైర్మెన్ రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీకి చైర్మెన్‌గా, సమాచారా శాఖ కమిషనర్ లేదా స్పెషల్ కమిషనర్ కో-చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ప్రతినిధులుగా ఉంటారని మార్గదర్శకాలు వివరించారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మెన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని నిబందనల్లో పేర్కొన్నారు. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుందని జీవోలో తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

## బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్

## రానున్న ఎన్నికల గెలుపే లక్ష్యంగా అడుగులు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోండ్ల సంతోష్ తో పాటు 26 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ చేస్తున్న సేవను ఆహ్వానించి వారి అడుగుజాడల్లో కుమారి గ్రామ అభివృద్ధిలో భాగమవుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ పేరే అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, VDC శ్రీనివాస్,మరియు గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

# అదిలాబాద్ రూరల్ మండలం లోని గ్రామాల్లో కొత్త పాలకవర్గం



జందాపూర్ గ్రామ సర్పంచ్ గా బత్తుల గంగమ్మను ప్రమాణస్వీకారం చేస్తున్న ఆదిలాబాద్ గ్రామీణ ఎంపీ ఓ ఆనంద్



చాందటి గ్రామ సర్పంచిగా మరియు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులను ప్రమాణ స్వీకార చేస్తున్న ఎంపీ ఓ ఆనంద్




చాందటి గ్రామ సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎం పి ఓ ఆనంద్ దృశ్యం



: ప్రమాణ స్వీకారం సందర్భంగా నూతన సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ ను సన్మానిస్తున్న జందాపూర్ మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ రూరల్ మండలంలోని జందాపూర్ గ్రామం మరియు చాంద(టి) గ్రామం గ్రామ సచివాలయంలోని నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం జందాపూర్ గ్రామంలో చాందా టి ఘనంగా నూతన పాలవర్గం ప్రమాణ స్వీకారం చేశారు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఎంపీ ఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రజాసేవలో గ్రామ అభివృద్ధికై అందరం కలిసి కట్టుగా కుల మత అన్ని పార్టీల అతీతంగా గ్రామ అభివృద్ధికై పాటుపడాలని ఎంపీ ఓ ఆనంద్ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జందాపూర్ సర్పంచ్ బత్తుల గంగమ్మ నారాయణ చాందటి గ్రామ సర్పంచ్ కత్తురి మంజూష అఖిలేష్ జందాపూర్ ఉప సర్పంచ్ పుప్పాల కృష్ణవేణి సంతోష్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ పంచాయితీ కార్యదర్శి కారోబార్ జందాపూర్ గ్రామ చాందటి గ్రామ పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు



అదిలాబాద్ గ్రామీణ ఎంపీ ఓ ఆనంద్ ని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ దృశ్యం

# పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్?

## బైంసా పట్టణం లోని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ?



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



విద్యార్థులతో ప్రజా ట్రస్ట్ చైర్మన్

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 22 అమృత్ తలంగాణ బైంసా పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ap nagar), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కిసాన్ గల్లీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ఆశ్రమ పాఠశాల, మైనారిటీ గురుకులం, మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల, మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ (కిసాన్ గల్లీ) పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ చైర్మెన్ మోహన్ రావ్ పటేల్ గారు స్టడీ మెటీరియల్ (ALL IN ONE) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదివేమె ళకువలు,అనుసరించల్సిన విధానంపై వివరించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు మోహన్ రావ్ పటేల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు బైంసా టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బైంసా మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ నాయకుల డిమాండ్



నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 22 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో గల మున్సిపల్ కార్మికులు 4 రోజుల నుంచి ధర్నా చేస్తున్న సందర్భంగా లిమునిసిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు దర్శనాల నాగేష్,నిర్మల్ జిల్లా సిఐటియూ కార్యదర్శి బొమ్మెన.సురేష్ మెడికల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, కార్మికులకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన సురేష్లి మాట్లాడుతూ కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి. జీవో నెంబర్ 60 ప్రకారము. 16,600 కార్మికులకు ఇవ్వాలి, 20023 రాష్ట్రవ్యాప్తంగా 30% పిఆర్సి ఇంప్లిమెంట్ చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు బైంసా మున్సిపాలిటీలో 10540 అమలు చేస్తున్నారు. ఒక నెలకు 6000 రూపాయల నుంచి సంవత్సరానికి 72 వేల రూపాయలు కార్మికుడు నష్టపోతున్నాడు. 150 మంది కార్మికులకు 3 కోట్ల 24 లక్షల 3 సంవత్సరాల్లో నష్టపోయారు. కార్మికులకు గత మూడు సంవత్సరాలు నుంచి కార్మికుల కొట్టగొట్టే పని మున్సిపాలిటీ అధికారులు జిల్లా కలెక్టర్ గారు చేయడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరం నుంచి 30/.prc పెంచడం జరిగింది . కానీ బైంసా మున్సిపాలిటీలో దీన్ని అమలు చేయకపోవడమా,లేదా పక్కదారి పట్టియడమనేది ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ అధికార యంత్రాంగం కార్మికులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

కార్మికులను సిఐటియు లోకి ఆహ్వానించడం జరిగింది ఇందుకు కార్మికులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గఫూర్, ఇమ్రాన్, ఆరిఫ్, విజయ్, సలీం, అమీర్, తదితరులు పాల్గొన్నారు

# మావల గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ మహొత్సవంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మావల గ్రామ పంచాయతీలో ప్రమాణ స్వీకారం నూతన సర్పంచ్ వార్డు సభ్యులతో బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని సన్మానిస్తున్న దృశ్యం



ప్రమాణ స్వీకారం అనంతరం మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల సర్పంచ్ గా గెలుపొందిన ధర్మపురి చంద్రశేఖర్ గ్రామపంచాయతీ ప్రజలకు కృతజ్ఞతగా కృతజ్ఞత ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ , తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ డిసిసి అధ్యక్షులు సాజీద్ ఖాన్ మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జనరల్ గంద్రత్ సుజాత , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ నల్ల వనిత -రాజేశ్వర్ , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీజే చప్పుళ్ల నడుమ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయంలో ధర్మపురి చంద్రశేఖర్ , వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్, తెలంగాణ యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ వేముల నాగరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రేండ్ల రాజన్న, నలిమేల నవీన్ రెడ్డి, ఎంబడి మధు, మోసిన్ ఖాన్, సంతోష్, ఏరా గంగన్న, గ్రామ పెద్దలు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానందలో ఆకట్టుకున్న మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 22:మెట్ పల్లి పట్టణంలోని వివేకానంద హైస్కూల్ లో సోమవారం నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు గణిత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ ద్వారా గణితాన్ని ఆసక్తికరంగా,సులభంగా, నిజ జీవితంలో దాని ప్రాముఖ్యతను చూపించడానికి అవకాశం చిక్కిందని అన్నారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల గణితం పట్ల విద్యార్థులకు మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోదురు శాంతినికేతన్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం

## అలరించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్



మ్యాథమెటిక్స్ మెథడ్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 22 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు శాంతినికేతన్ స్కూల్లో ఈరోజు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు . ఇటువంటి మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ ద్వారా మ్యాథమెటిక్స్ పై పిల్లలకి అవగాహన ,ఆసక్తి తోపాటు నిజ జీవితంలో గణితము ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని, ఇట్టి ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసిన శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యాన్ని, టీచర్లను అలాగే పిల్లల ఆక్టివిటీస్ చూసి వారిని అభినందించారు పేరెంట్స్ అడిగిన ప్రశ్నలకి పిల్లలు సులభమైన పద్ధతిలో, షార్ట్ మెథడ్స్ సమాధానాలు అలరించాయి, ఇట్టి కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్, కరస్పాండెంట్ బూరం నారాయణ, టీచర్స్ సుజాత ,సంతోష, అఖిత వనిత ,జోషిక, గీత ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు ,పేరెంట్స్, పెద్దలు పాల్గొన్నారు

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాలు

## ఇబ్రహీంపట్నం మండలం లోని గ్రామాలలో కొత్త పాలకవర్గం




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 22 ఇబ్రహీంపట్నం మండలం లోని గోదురు, తోపాటు వివిధ గ్రామాలలో గ్రామ సచివాలయంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు గోధుర్ లో ఘనంగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సేవలో గ్రామ అభివృద్ధికై అందరం కలిసికట్టుగా కుల మత అన్ని పార్టీల అతీతంగా గ్రామ అభివృద్ధికై పాటుపడతామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బండి రాజేష్ ,ఉప సర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కరోబార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్న అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ. ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బి.ఎల్.ఓ. లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మొగిలిపేటలో కొలువు దీరిన నూతన పాలక వర్గం

## పండగలా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం..... భారీగా హాజరైన గ్రామ ప్రజలు.

మల్లాపూర్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 22 మల్లాపూర్ మండలం ప్రతి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ కార్యవర్గమైన సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో పాలన స్తంభించిపోయి ఏ పనులు సక్రమంగా జరగక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నది ఎవరు కాదనలేని సత్యం ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు జరపడం తద్వారా ఈ ప్రమాణ స్వీకారాలు చేయడం ప్రజలకు కాసింత ఊరట లభించిందని భావిస్తున్నారు. ఇక మల్లాపూర్ మండలం లోని మేజర్ గ్రామపంచాయతీలైన మల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి చిట్యాల లక్ష్మణ్ గెలుపొందగా,మొగిలిపేటలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గోల్కొండ కళారమేష్ అత్యంత భారీ మెజారిటీతో గెలిచి మండలంలో రెండవ స్థానం సాధించారు అలాగే గెలిచిన 12 మంది వార్డు మెంబర్ లను వారిచేత ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన దండవేణి రాజేందర్ లను, పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య గ్రామ పంచాయితీలో ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ ప్రజలు తరలి రావడం విశేషం. ప్రమాణ స్వీకారనంతరం సర్పంచ్ కళారమేష్ మాట్లాడుతూ ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎటువంటి రాగద్వేషాలు లేకుండా అందరికి సమన్యాయం చేస్తానని ప్రజలకు అందుబాటులో అంటూ సేవచేస్తానని అన్నారు .ఉప సర్పంచ్ దండవేణి రాజేందర్ మాట్లాడుతూ నన్ను ఉప సర్పంచ్ గా ఎంచుకున్న వార్డు సభ్యులు లకు గ్రామప్రజలకు రుణపడి ఉంటానని ప్రజల అభీష్టం మేరకు పని చేస్తానని అన్నారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి జలపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మిమ్మల్ని గెలిపించి శాలువాలతో సత్కరిస్తున్నారంటే దానర్థం , సమస్యల పరిష్కారానికి కంకణం కట్టినట్టుగా భావించాలని గెలిచిన అభ్యర్థులనుద్దేశించి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసుల చిన్నయ్య , మాసుల బుచ్చిరెడ్డి, వర్ధ సురేష్, నైనేని రాజేందర్, గంధం రాజేందర్ , గంధం రాజేష్ , కాంగ్రెస్ కార్యకర్తలు, విడిసి సభ్యులు,ఇతర పార్టీల నాయకులు,రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ పంచాయితీ సిబ్బంది , పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు . పరిపాలన ఎలా ఉ



ంటుందో గానీ ప్రమాణ స్వీకారం మాత్రం ఒక మహోత్సవంలా జరిగిందని ప్రజలు భావిస్తున్నారు.

ప్రమాణ స్వీకారానికొచ్చిన ప్రజల్లో అసంతృప్తి

ఇదిలా ఉండగా మొగిలిపేట చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఏడు వార్డులకు ఎన్నిక జరగకపోవడం విడ్డూరమని, తాము ఉండి కూడా తమ ఓటును వినియోగించుకోలేకపోయామని వాపోతున్నారు.ఏమి హామీలిస్తే మిమ్మల్ని ఏకగ్రీవం చేశామని ప్రజలు అడుగుతున్నారు .ఒక్కరే నామినేషన్ వేస్తే ఏకగ్రీవం అవుతుంది గానీ తమ స్వప్రయోజనాల కోసం ఇంకొక్కరిని విరమింప చేస్తే అది ఏకగ్రీవం ఎలా అవుతుందో చెప్పాలని ప్రజలు అడుగుతున్నారు .1) బెదిరించడం 2) బతిమాలడం అవుతుంది.

1) సరే మిమ్మల్ని ఏకగ్రీవం చేసి మీకు ఖర్చు తగ్గించాం .

2) వేరే రూపంలో మమ్మల్ని( వార్డు సభ్యుల్ని) తాకట్టు పెట్టగా వచ్చిన పైకం.


రెండు రకాల లబ్దిపొందిన మీరు వచ్చిన ఆ మొత్తాన్ని వార్డుల అభివృద్ధి కి ఉపయోగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. యుద్ధంలో నిలబడి పోరాడి గెలిచిన వీరునికి విలువ ఉంటుంది గానీ రాజీపడి పారిపోయి వచ్చిన వారికి విలువ ఉండదు.ఇది టెక్నికల్ గా సాధ్యమేమో గానీ ప్రజల గుండెల్లో స్థానం ఉండదని ప్రజలు భావిస్తున్నారు.

# కొలువుదీరిన గ్రామపంచాయతీ పాలక పక్షాలు

## నూతన సర్పంచులను ఉపసర్పంచులను వార్డు మెంబర్లను ప్రమాణస్వీకారం చేయించిన అధికారులు.......




సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నర్వడి ప్రవీణ్ పటేల్



కుస్లి సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన దృశ్యం



నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి



నర్సాపూర్ జి సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు



వడ్తాల్ గ్రామపంచాయతీ పాలకపక్ష ప్రమాణస్వీకారోత్సవం




నందన్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కూన హేమలత మహేష్, ఉప సర్పంచ్



గొల్లమడ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన చేన్న వసంత లక్ష్మయ్య,



ఆర్లీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మురళి



బామ్నీ బి గ్రామపంచాయతీ పాలక పక్షం ప్రమాణస్వీకారం చేయిస్తున్న తాసిల్దార్ శ్రీకాంత్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 22 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లోనీ అన్ని మండలాల్లోని గ్రామపంచాయతీలలో కొలువు దీరిన గ్రామ పంచాయతీ పాలక పక్షాలు అధికారులు నూతనంగా ఎన్నుకోబడిన వారిని మూర్త సమయానికి సర్పంచ్ లు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణస్వీకారం చేయడం జరిగింది



బామ్ని ఉపసర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న రవి

# జిల్లా కేంద్రం ఖుర్షిద్ నగర్ లోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ గోడౌన్ ను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆకస్మికంగా తనిఖీ





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కేంద్రం ఖుర్షిద్ నగర్ లోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ గోడౌన్ ను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లోని సోయాబీన్ నిల్వలను, వాహనాల ద్వారా ఎగుమతి, దిగుమతి ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగుమతి అవుతున్న సోయాబీన్ నాణ్యత శాంపిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి పంట కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మేనేజర్, వి.రవి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలి

## నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పెంబి మండలంలో నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ అమలు తీరుపై ఆమె జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, పోషకాహారం, త్రాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు పెంబి మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెంబి మండల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి అన్ని రంగాల్లో పెంబి బ్లాక్‌ను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించడం గర్వకారణమన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల అంకితభావంతో ఈ కార్యక్రమం పెంబిలో విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. అన్ని విభాగాల్లో పెంబి బ్లాక్‌ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమీక్షా సమావేశానికి ముందు కలెక్టరేట్‌కు వచ్చిన ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లు కలెక్టర్ ఛాంబర్‌లో పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో శంకర్, పశు వైద్య శాఖ అధికారి బాలిక్ అహ్మద్, ఎల్డీఎం రామ్ గోపాల్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్ల్స్ హైస్కూల్లో ఘనంగా రామానుజన్ జయంతి, గణిత దినోత్సవం..



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 22 : పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 11 గంటలకు జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి పాఠశాలలో క్విజ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు విద్యార్థులచే గణిత మోడల్స్ మరియు ఫార్ములాలకు సంబంధించిన వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి డి చంద్రకల మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందినారని పేర్కొన్నారు విద్యార్థులు నిత్యజీవితంలో గణితాన్ని ఉపయోగించడమే కాకుండా భవిష్యత్తు జీవితంలో స్థిరపడడానికి గణితం యొక్క ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, రజాక్, తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య, అశోక్, రమ్య, ఉమా రాణి, కరుణాకర్, కుమార్, ఇంతియాజ్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా క్షేత్రంలో ఎన్నుకోబడిన మాల సంఘం ఆధ్వర్యంలో సన్మానం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు తేది 24 డిసెంబర్ రోజు ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఆదిలాబాద్ జిల్లా లో గెలుపొందిన వారిని ఘనంగా సన్మానం చేయడానికి సమస్త జిల్లా మాల కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆదిలాబాద్ జిల్లా క్లబ్ నందు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ కార్యక్రమం లో మేకల మల్లన్న, సింగరి అశోక్, రాఘవేంద్ర, స్వామి, గంగన్న మొదలగు సభ్యులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు నాయకులు

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.






**వీడియో కాన్ఫరెన్స్ లు పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులు**

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ, ఏఆర్వోల తో ఎస్ఐఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు దాదాపు 10 వేల చొప్పున మ్యాపింగ్ ప్రక్రియను చేయాలని అన్నారు. వారం రోజుల లోపు మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోపు ఈ ప్రక్రియ ముగించాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటరు జాబితాలో సరిగా లేని ఓటర్ల ఫోటోలు గుర్తించి, ఫారం నంబరు 8 ద్వారా అసలైన ఫోటోలతో ఆధునీకరించాలని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సరిపడినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు ఈ విసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గ కేంద్రం కాంగ్రెస్ కైవసం... ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి కుర్మే అన్నపూర్ణ మహేందర్

### బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా – ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గ కేంద్రమైన బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా భారీ మెజారిటీతో విజయం సాధించిన కుర్మే అన్నపూర్ణ మహేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య గారితో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ ని శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గ కేంద్రమైన బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన సర్పంచ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహిమొద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస్,కుచ్లాపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న,



మొహమ్మద్,బారె నాగేందర్,బొజ్జ సాయన్న,చందు,అక్కపెల్లి లక్ష్మణ్, కౌసర్,విలాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,అనిల్ రెడ్డి,లింగ రెడ్డి, మొగలన యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం, సన్నీ రెడ్డి తదితరులు ఉన్నారు

## ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

**పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహణ.**

**జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన 32 ఫిర్యాదుదారులు తక్షణమే ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి, పరిష్కారానికి హామీ.**

**అసాంఘిక కార్యకలాపాలపై, ఎలాంటి సమాచారమైన 8712659973 నెంబర్ కి వాట్సప్ ద్వారా అందించవచ్చు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వారి ఫిర్యాదుల ను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం విశ్వాసం పెంపొందించబడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల రోజు సందర్భంగా ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి 32 ఫిర్యాదు దారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులను ఓపిగ్గా విని వారి సమస్యల పట్ల సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన సమస్యల పైన గంజాయి, మట్కా, గుడుంబా మాదకద్రవ్యాల లాంటి ఎలాంటి సమాచారమైన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ రూపంలో అందజేయాలని ఈ వాట్సాప్ నేరుగా జిల్లా ఎస్పీ గారికి నిర్వహించబడుతుంది సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్– క్యా సూపర్ కూల్ హై హమ్– యమ్లా పగ్లా దీవానా 2– తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ–హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!


శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

## నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

## ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది




గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com